ప్రజాశక్తి

గురువారం 27 నవంబర్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

లేబర్ కోడ్లు, నల్ల చట్టాలు ఉపసంహరించే వరకూ ఉద్యమం



ఒంగోలులో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

- నల్ల చట్టాలను నిరసిస్తూ బైక్ ర్యాలీ
- ఫాసిస్ట్ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా మరో ఐక్య పోరాటం
- సంయుక్త కిసాన్ మోర్చా-ట్రేడ్ యూనియన్ల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోపిడీ గావిస్తున్న ఫాసిస్ట్ పాలకుల విధానాలకు మరో ఐక్య పోరాటం చేపట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలు – నాలుగు లేబర్ కోడ్లు కు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా – ట్రేడ్ యూనియన్ల జెఎసి దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం నాడు ఒంగోలు లో బైక్ ర్యాలీ – నిరసన ప్రదర్శన చేపట్టారు. సంయుక్త కిసాన్ మోర్చా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఎల్ బిజి భవన్) ఎపి రైతు సంఘం (మల్లయ్య లింగం భవన్) సిఐటియు, ఎఐటియుసి,ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం,, ఐఎఫ్టియు, వ్యవసాయ కార్మికసంఘం జెఎసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రీప్రజెంటెవ్స్ యూనియన్ మద్దతు ప్రకటించింది.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న చుండూరి రంగారావు

బైక్ ర్యాలీ ఫ్లై ఓవర్ వంతెన, ఆర్ టిసి బస్టాండ్, తులసిరామ్, అద్దంకి బస్టాండ్, పాతమార్కెట్, మస్తాన్ దర్గా, కొత్తపట్నం బస్టాండ్, ఎబిఎం కాలేజీ చర్చి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ▶ 2లో

సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు కృషి

- కలెక్టర్ వినోద్‌కుమార్
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ ఐక్యత, సమగ్రతను సంరక్షిస్తూ.. సౌభ్రాతత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. విద్యార్థులు, సభికులతో భారత రాజ్యాంగ పీఠికను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అభివద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు.



విద్యార్థులతో కలెక్టర్ వినోద్‌కుమార్

రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు.ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో కర్ణాటక రాష్ట్రంలో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ కు నేను ఎంపి కయ్యానని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. సామాజిక స్పృహ, అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం మాట్లాడారు. అనంతరం మాక్ పార్లమెంట్ కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

నా జీవితం నాశనం చేశాడు..

- ఎక్సైజ్ జిల్లాస్థాయి అధికారిపై మహిళా ఉద్యోగి లేఖ
- ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు చేరిన లెటర్..

ప్రజాశక్తి-ఒంగోలు, శింగరాయకొండ

ఎక్సైజ్ శాఖలో ఓ జిల్లాస్థాయి ఉన్నతాధికారిపై ఆ శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగి రాసిన లేఖ బుధవారం సోషల్‌మీడియాలో, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోనూ హల్‌చల్ చేసింది. ప్రకాశం, బాపట్ల.. ఈ రెండు జిల్లాల్లోనూ ఈ ఘటన చోటుచేసుకుంది. ఎక్సైజ్‌శాఖలో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగి అదే శాఖలో పనిచేస్తున్న ఉన్నత స్థాయి ఉద్యోగి గురించి చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన ఈ లేఖ అన్ని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు వెళ్లినట్లు సమాచారం. ▶ 2లో



అభాగ్యురాలి పేరుతో వచ్చిన లెటర్

సమగ్రాభివృద్ధే ఎజెండా.?

- కొత్త జిల్లాలపై పార్టీల్లో కసరత్తు
- సారథులపై ఇప్పటి నుంచే తర్జనభర్జన
- మార్కాపురం జిల్లాతో పశ్చిమాన ఉత్సాహం
- బలమైన జిల్లాగా 'ప్రకాశం' రూపాంతరం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రకాశం జిల్లా ఏర్పాటైనప్పటి నుంచీ ఇప్పటికి రెండుసార్లు మార్పులు చేర్పులకు గురైంది. భౌగోళిక స్వరూపాలు మారాయి. ఎన్ని జరిగినా జరగాల్సిన అభివృద్ధి మాత్రం ఎండమావిగానే ఉంది. వెనుకబాటును అధిగమించనందునే ఉద్యమాలు, ప్రత్యేక జిల్లా పోరాటాలు నడిచాయి. ఎట్టకేలకు తాజాగా మార్కాపురం జిల్లాకు ఆమోదం.. ప్రకాశంలో మరో రెండు కీలక నియోజక వర్గాల విలీనం ప్రక్రియ ఖాయమైంది. అన్ని మార్పులు, చేర్పులకు సిఎం చంద్రబాబు ఆమోదించిన సంగతి తెలిసిందే.. ఇక లాంఛనంగా జరగాల్సిన ప్రక్రియే మిగిలింది. మార్కాపురం జిల్లా ఏర్పాటుపై పశ్చిమాన ఉత్సాహం కనిపిస్తోంది. అన్ని వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. ఇక కొత్త జిల్లాల్లో సమగ్రాభివృద్ధి ఎజెండాగా సాగాల్సిన తరుణం కూడా ఆసన్నమైంది. పశ్చిమ ప్రాంతంలో పాలనాసౌలభ్యం పెరగనుంది. ప్రకాశంలో విలీనం కానున్న అద్దంకి, కందుకూరు నియోజకవర్గాల్లోనూ అన్ని పార్టీలు, ప్రజానీకంలో హర్షం వ్యక్తమవుతోంది. జిల్లా కేంద్రానికి దగ్గరగా రాబోతున్నాయి. ఇక రాజకీయ పార్టీల్లో ఇప్పటి నుంచే పాలనాపరమైన పెత్తనం.. కీలక బాధ్యతలపై చర్చ సాగుతోంది. కొత్త జిల్లాలో ఎవరు బాస్ అనే చర్చ పార్టీల్లో మొదలైంది. ఎవరు కీలకం కానున్నారు? ఎవరు ప్రాధాన్యత పాత్రలో ఉంటారు? అనే దానిపై ఇప్పటి నుంచే కసరత్తు మొదలైంది. చర్చల్లో పలువురు నేతల పేర్లు వినిపిస్తున్నాయి. తెలుగుదేశంలో ఈ చర్చ కీలకంగా మారింది. అటు వైసిపి కూడా కొత్త జిల్లాల్లో నాయకత్వంపై ఆలోచనలో పడింది. ప్రకాశంలో ఎవరుండాలి? మార్కాపురం జిల్లాకు ఎవరిని పెట్టాలనే దానిపై తర్జనభర్జనల్లో ఇప్పటినుంచే ▶ 2లో

లేబర్ కోడ్లు, నల్ల చట్టాలు

ఉపసంహరించే వరకూ ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

ఎం.రమేష్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం (ఎల్‌బిజి భవన్) జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, ఏపి రైతుసంఘం (మల్లయ్య లింగం భవన్) జిల్లా అధ్యక్షులు వి.హనుమారెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడారు. అయిదేళ్ల క్రితం కేంద్రం సంయుక్త కిసాన్ మోర్చాకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెనక్కి తగ్గిందని ఆరోపణలు చేశారు. పంటల మద్దతు ధరలకు చట్టపరమైన హామీ ఇవ్వకపోగా, రద్దయిన మూడు నల్ల చట్టాల కంటే ప్రమాదకరమైన విధానాలు రూపొందించిందని దునుమాడారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధంగా మార్కెట్ సంస్కరణలను ప్రకటించిందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలను అమలు పరచడంలో ముందుపీఠిన ఉంటుందని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నయవంచన పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పమిడి వెంకటరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మలచే నాలుగు లేబర్ కోడ్లు అత్యంత ప్రమాదకరమన్నారు. కేంద్రం రూపొందించిన లేబర్ కోడ్లు రద్దు అయ్యేంత వరకు ఉద్యమం చేపట్టాలన్నారు.

రైతు కూలి సంఘ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ దినం స్ఫూర్తితో కార్మిక చట్టాల అమలుకు పోరాడాలన్నారు.

ఎపి రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలితకుమారి మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీ ఇస్తున్న ప్రభుత్వాలు దేశానికి అన్నం పెట్టే రైతుకు పంట రాయితీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు స్థానే నాలుగు లేబర్ కోడ్లు అమలు పేరున 40 కోట్ల కార్మికుల నుదుటిపై మరణ శాసనం లిఖించారని ధ్వజమెత్తారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ అమల్లోకి రావడంతో 300 మంది వరకు ఉద్యోగులు ఉన్న సంస్థలు కార్మికులను ప్రభుత్వ అనుమతి లేకుండానే తొలగించే స్వేచ్ఛ పొందుతాయన్నారు. దీంతో వేలాదిమంది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని చెప్పారు. వి.హనుమారెడ్డి మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలు నిరోధిస్తామని రాత పూర్వక హామీ ఇచ్చిన మోడీ డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయలేమని సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేయడం సిగ్గుచేటని విమర్శించారు.

రైతు సంఘ జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు మాట్లాడుతూ రైతాంగాన్ని దిగజార్చే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఎఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి ఎం ఎస్ సాయి మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా కాల్ డ్యూటీ పేరుతో శ్రమ దోపిడీకి తెర లేపినట్లు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ నల్ల చట్టాలు ఉపసంహరించే వరకు, లేబర్ కోడ్లు రద్దు పరచే వరకు కార్మిక, కర్షక, శ్రామిక ఐక్య పోరాటం చేపట్టాలని పిలుపుని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.మాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి.కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి కల్పన, సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు, జి రమేష్, టి మహేష్, కొలా రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు సిహెచ్ చిరంజీవి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ రాంబాబు, జి శేషయ్య, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, రైతుకూలి సంఘనాయకులు, కోటేశ్వరరావు, పద్మ, ఎఐటియుసి నాయకులు శ్రీరాం శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధే ఎజెండా..?

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. ఎందుకంటే ఈ నెలాఖరుకు నోటిఫికేషన్ రానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీల్లో ఈ చర్చ కూడా హాట్‌టాపిక్‌గా మారింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు కోసం కీలకంగా నియోజకవర్గ కేంద్ర ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముందున్నారు. ఇప్పుడు ఆయనే కీలకపాత్ర పోషిస్తారా? అనేదీ ఆ పార్టీలో చర్చగా మారింది. మరో కీలక నేత కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి చర్చలో ఉన్నారు. అయితే వీరిద్దరిలో ఎవరు కీలకపాత్రలో ఉండబోతున్నారన్నదీ పార్టీలో తేల్చాల్సి ఉంది. మంత్రులు, జిల్లా నేతలూ దీనిపై ఇప్పటి నుంచే అంచనాల్లో ఉన్నారు. ఇక వైసిపి విషయానికి వస్తే ప్రస్తుత దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ఈ ప్రాంతానికే పరిమితమవుతారా? లేక పార్లమెంటు అధ్యక్షుడిగా ఉంటారా? అనేదీ చూడాలి. ఆయన పార్లమెంటు అధ్యక్షుడైతే రెండు జిల్లాల్లో సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని కొత్తగా నేతలను నియమించే ఆలోచనలో ఉన్నారు. ఇక ప్రకాశం జిల్లా ఇప్పుడు ఎనిమిది నియోజకవర్గాల నుంచి ఆరు నియోజకవర్గాలకు తగ్గినా ఉన్నంతలో బలమైన జిల్లాగానే కాబోతోంది. ఎందుకంటే కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలతో పాటు గతంలో ప్రతిపాదనల్లో లేని దర్శి కూడా ఇటే ఉంటున్నందున అన్ని కోణాల రీత్యా బలంగానే కనిపిస్తోంది. వనరులపరంగా గతం కన్నా బలం పెరిగింది. రామాయపట్నం పోర్టు తిరిగి ప్రకాశంలో పరిధిలోకి రానుంది. ఇదే కీలకం. దీని కోసం ఈ నియోజకవర్గాన్ని నెల్లూరులోనే ఉంచుతున్నారనే చర్చ కూడా ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. కందుకూరు ప్రజల ఆకాంక్ష నెరవేరింది. ఇక ప్రకాశం జిల్లాలో ఇద్దరు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా వీరాంజనేయస్వామి కొనసాగుతారు. జిల్లా నుంచి మంత్రివర్గంలో బలమైన ప్రతినిధులుగాఉంటారు. మార్కాపురం జిల్లాకు ప్రస్తుతానికి వీరిద్దరు మంత్రులే అన్ని వ్యవహారాలూ చూడాల్సి ఉంది. ప్రకాశంలోనూ పార్టీ అధ్యక్షుడు ఎంపికపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కాపురం జిల్లాకు కొత్తగా ఆ వైపు బలమైన సామాజికవర్గం నుంచే నియమించే పరిస్థితిలో ఈ వైపు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల పేరు చర్చలోకి వచ్చింది. ఇక వామపక్షాలైన సిపిఎం, సిపిఐ, జనసేన తదితర పార్టీలూ రెండు జిల్లాల్లో కొత్త సారథులను నియమించుకోవాల్సి ఉంది. అన్ని పార్టీల్లోనూ కొత్త నాయకత్వంపై చర్చ మొదలవ్వడం అనివార్యమైంది. ఉమ్మడి ప్రకాశం నుంచి ఏర్పాటైన మార్కాపురం, ప్రకాశం జిల్లాల వెనుకబాటు అలాగే ఉన్నందున వీటి సమగ్రాభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలనే అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

నా జీవితం నాశనం చేశాడు..

(మొదటిపేజీ తరువాయి)

లేఖలోని వివరాల ప్రకారం.. 'మాది చిత్తూరు జిల్లా.. నేను ఒక ఒంటరి మహిళని.. నేను కొన్ని సంవత్సరాలుగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నా.. ఆ సమయంలో ఒక అధికారి నన్ను లోబర్చుకొని తోడుగా ఉంటానని డబ్బు ఆశ చూపి.. నన్ను ఇబ్బందులకు గురిచేశాడు.. దానికి తాను లొంగక పోవడంతో ప్రత్యేకంగా టార్గెట్ చేసి పని ఒత్తిడి పెంచి అతనికున్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని నన్ను ఇబ్బందులు పెట్టాడు. ఆ తర్వాత కొంతకాలం తప్పుడు ఫైల్స్‌లో ఇరికిస్తానని నన్ను భయపెట్టాడు... నేను తీవ్రమైన ఆవేదనకు గురయ్యా.. ఆ తర్వాత నన్ను లోబర్చుకున్నాడు.. అతనితో విహారయాత్రలకు కూడా తీసుకెళ్లాడు. వేరే చోటకి బదిలీ అయ్యే సమయంలో మరొకరితో నాకు అక్రమ సంబంధం అంట కడుతూ.. తనకున్న అధికార బలంతో కట్టు కథలు చెప్పి.. నా పరువు తీసి నా జీవితం నాశనం చేశాడు' అని ఆ లేఖలో పేర్కొంది. ఈ అధికారి విశాఖపట్నంలో, విజయవాడ కమిషనర్ కార్యాలయంలో ఇలాంటివే చేసేవాడని లేఖలో తెలిపింది. అక్కడ పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని చెప్పింది. నెల్లూరు జిల్లాలో పనిచేస్తూ ఉన్న సమయంలో అమాయకపు దళిత మహిళకు తన డబ్బును ఎర చూపించి ఆమె జీవితాన్ని నాశనం చేశాడని తెలిపింది. ఈ అధికారి ప్రస్తుతం ఒంగోలులో అడుగుపెట్టి అప్పుడే తన ప్రతాపం చూపించడం మొదలుపెట్టాడని, ఆ ప్రాంతంలో పనిచేస్తున్న మహిళలను టార్గెట్ చేయడం మొదలు పెట్టాడని వివరించింది. ఇలాంటి వాళ్లు ఎక్సైజ్ శాఖలో ఉండటం దౌర్భాగ్యమని, దయచేసి మహిళా అధికారులు జాగ్రత్త పడాలని ఈ లేఖ రాస్తూ.. 'ఇట్లు మోసపోయిన ఓ అభాగ్యురాలు' పేరుతో లేఖను అన్ని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు పంపించింది. ఈ లేఖను చదివి.. ఆశ్చర్యానికి గురైన ఎక్సైజ్ అధికారులు,ఉద్యోగులు తమకేమీ తెలియదన్నట్లు మిన్నకుండిపోవడం గమనార్హం.

సానికవరంలో మాక్ అసెంబ్లీ

ప్రజాశక్తి-పెద్దారవీడు : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని సానికవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ విద్యార్థులు స్పీకర్‌గా వెంకటలక్ష్మి, ప్రతిపక్ష నాయకురాలిగా అనిత, సిఎంగా వైష్ణవి, పలువురు మంత్రులుగా వ్యవహరిస్తూ అబ్బురపరిచారు. అనంతరం పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఎంపిడిఒ ఎస్.జాన్ సుందరం, ఎంఇఒలు శ్రీనివాసులు, సుబ్రమణ్యం పాల్గొని ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మూడు వందలకు పైగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ మల్లారెడ్డి, సర్పంచి మూల రమణారెడ్డి, గ్రామ పెద్దలు యోగిరెడ్డిపాల్గొన్నారు.

చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్ : వికసిత్ భారత్ పథకంలో భాగంగా గిద్దలూరు మండల మహిళా సమాఖ్య సభ్యులు జెండర్ చట్టాలపై మహిళలకు అవగాహనా కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఆర్థిక సాధికారత, పురోగతిలో లింగ వివక్ష, విద్య, వైద్య నైపుణ్యము, బాలికల లైంగిక వివక్ష, గృహ హింస వేధింపులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం జి. శేషారెడ్డి, మండల సమాఖ్య పతధికారులు, సిసిలు రంగనాయకులు, వెంకటేశ్వర్లు, విఒఎలు, విఒబిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం అంబవరం గ్రామంలోని 33 కెవి ఫీడర్ విద్యుత్ కేంద్రం పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ డిఇఇ శేషగిరిరావు తెలిపారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-పామూరు

కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమం మాల్యాద్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి రాజ్యాంగం కల్పించిన కార్మికుల హక్కులను చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల రద్దు చేయాలని లేని పక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. స్వాతంత్రం రాక మునుపు కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం, బిజెపి ప్రభుత్వం దుర్మార్గానికి నేడు 12 గంటలు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ చట్టాల వల్ల భారతదేశంలో కార్మికులు, మహిళలు రాత్రి వేళలో కూడా పనులు చేయాలని, సామాజిక భద్రత, సంఘం పెట్టుకొన్ని హక్కు, సమ్మె హక్కు ,వేతనాల హక్కు, పని భద్రత, సంక్షేమ చట్టాలు, నేడు కనుమరుగయ్యే పరిస్థితి ఉందని గుర్తు చేశారు. కార్మికులు యాజమానికి పారిశ్రామికవేత్తలకు వెట్టి బానిసలుగా మార్చే ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికవర్గం ఉద్యమాలు ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ బి నాగేశ్వరరావు పంచాయితీ యూనియన్ నాయకులు ప్రకాశం,కొండయ్య సివిల్ సప్లై నాయకులు సురేష్ , నారాయణ ప్రజాసంఘాల నాయకులు శంకర, సి హెచ్ వెంకటేశ్వర్లు షేక్ నాయబ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హనుమంతునిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కమిటీ కో కన్వీనర్ కేతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులకు కొన్ని హక్కులు చట్టాల రూపంలో వచ్చాయన్నారు. ఎనిమిది గంటల పని 12 గంటలకు మార్చిన ఘనత మోడీదన్నారు. కనీసం రూ.26 వేలు వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ఎక్కడా అమలు చేయలేదన్నారు. ఈ సందర్భంగా డిమాండ్ పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ సిహెచ్ రాజేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం నాయకురాలు రాణి, సిద్ధమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ నాయకురాలు లక్ష్మీదేవి, వీఆర్ఏ సంఘం నాయకులు ప్రభాకర్, బుజ్జి తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు ధారా నాగార్జున, యోహోషువా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి.రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పామూరులో మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్


వెలిగండ్లలో నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వెలిగండ్ల: బుధవారం వెలిగండ్ల మండల కేంద్రంలో అంగన్వాడి ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు కార్యదర్శి రాయళ్ళ మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు కాపాడుకోవడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మేధావులు, శాస్త్రవేత్తలు, కవులు వివిధ దేశాల నుంచి సలహాలు సూచనలు తీసుకొని 1083 రోజులు పాటు రాజ్యాంగ ముసాయిదాను తయారుచేసి 1949 నవంబర్ 26న ముసాయిదాను ఆమోదించారన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి ఇష్టానుసారంగా న్యాయ శాస్త్రాలను, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ల అమలును ఖండించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వాక సరళ, కేతనబోయిన పెద్దక్క, సిహెచ్ రఫియా, భాగ్యలక్ష్మి, సిహెచ్‌అనురాధ, నారాయణమ్మ, సుభాషిని, మాధవి, అంగనవాడి టీచర్స్, వీఆర్ఏ మండల యూనియన్ నాయకులు మోర్బోయిన అంకయ్య, బాలయ్య పాల్గొన్నారు.


కనిగిరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నేతలు

కనిగిరి: కనిగిరి పట్టణంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ ద్వారా నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సిఐటియు కార్యదర్శులు పిసి కేశవరావు, రాయల మాలకొండయ్యలు మాట్లాడుతూ కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కన్వీనర్ నరేంద్ర, ఏడుకొండలు, వలి, చెన్నకేశవులు, గురవయ్య, ప్రసాద్, టోపీవలి, ఖాజవలి, బ్రహ్మయ్య, బాలస్వామి, ఓబయ్య, ధర్మయ్య, నాగరాజు హాజరత్, చంటి పాల్గొన్నారు.

కొండపి: లేబర్ కోడ్‌లు రద్దు చెయ్యాలని కోరుతూ కొండపిలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజే మస్తాన్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల అమలును అడ్డుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.రూబెన్, బి.నాగభూషణం, యాకోబు దివ్య, అనురాధ, సుబ్బారెడ్డి, యోహాను, మల్లికార్జున పాల్గొన్నారు.

దర్శి: బిజెపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులకు నష్టమైన 4 లేబర్ కోడ్స్ నవంబరు 21 నుంచి అమలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గ చర్య అని, రద్దు చేసే వరకు సిఐటియు పోరాడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. స్థానిక గడియారం స్థంబం సెంటర్ వద్ద కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా సంఘాల అధ్వర్యంలో కెవి.పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన నిరసనలో మాట్లాడారు. ఈ చట్టాలు రద్దు చేసే వరకు ఉద్యోగ, కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, డివైఎఫ్ఐ, రైతు నాయకులు ఉప్పు నారాయణ, సందు వెంకటేశ్వరరావు, కెవి.పిచ్చయ్య, గుంటు బాలగురవయ్య, ఇత్తడి కోటయ్య, యోహెషువా, ఆదినారాయణ, షేక్ భాషా, యలమందారెడ్డి, ఉప్పు మోహనరావు పాల్గొన్నారు.


హనుమంతునిపాడులో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు



కొండపిలో నిరసన తెలియజేస్తున్న నాయకులు


దర్శిలో సిఐటియు నాయకులు నిరసన

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి-జరుగుమల్లి : విద్యార్థులకు పరిశుభ్రతతో, నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో కిరణ్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కామేపల్లి ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ పరిశీలించారు. మధ్యాహ్న బోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అనూరాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఉపాధ్యాయులు

పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-కొండపి : పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ముప్పవరం ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. రాజ్యాంగ పీఠికను చదివిన విద్యార్థి అనన్యాను, మాకు పార్లమెంట్ ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని శ్రీలక్ష్మిని ప్రశంసించారు. విద్యార్థుల చేతి వ్రాతను పరిశీలించి వారికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఎల్వి ప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యశాల నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు


ఉప్పుగుండూరులో 50 పడకల కమ్యూనిటీ ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు స్థల పరిశీలన చేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న ఒక ఎకరా 70 సెంట్లు స్థలంతో పాటుగా మరో రెండు చోట్ల ప్రభుత్వ స్థలాలను బృందానికి చూపించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఎంఐడిసి పోతయ్య యాదవ్, సూరిబాబు, టీడీపీ నాయకులు కనగాల శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ మసిముక్కు భాస్కరరావు, రిటైర్డ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె ఎల్ నాగేశ్వరరావు, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తెలగతోటి జాన్సన్, టిడిపి నాయకులు కనగాల కృష్ణ, ఉప్పుగుండూరు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, తేలప్రోలు శ్రీరాములు, కోడూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు రోశయ్యకు నివాళి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పురిటిగడ్డ ఈదుమూడి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు ఇంటూరి రోశయ్య(51) మరణం ఉద్యమానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు అన్నారు. బుధవారం ఈదుమూడిలో రోశయ్య మృతదేహాన్ని సందర్శించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ గ్రామంలో పుట్టిన ఉద్యమం జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించి ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో రోశయ్య కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, గద్దె త్యాగరాజు, కొలకలూరి విజ యె కుమార్, తేళ్ల జయరాజ్, బండారు సురేష్ పాల్గొన్నారు.

కాలు జారి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు : ప్రమాదవశాత్తూ కాలు జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలోని బివిఎన్ గ్రానైట్స్ వద్ద జరిగింది. చిత్తూరు జిల్లా రామకుప్పంకు చెందిన జి.మేఘనాథ్ (27) నెలరోజుల నుండి కరెంటు పని, వెల్డింగ్ పని చేయడానికి వచ్చారు. మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు కాలుజారి 13 అడుగుల నిర్మాణం నుంచి కిందపడిపోయారు. వైద్య చికిత్స కోసం మేఘనాథ్‌ని రిమ్స్ వైద్యశాలకి తరలించగా మృతి చెందారు. ఫిర్యాదు మేరకు టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు కేసు నమోదు చేసి మేఘనాద్ మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.


నివాళులర్పిస్తున్న జయంత్ బాబు

సిపిఎం పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-పామూరు

ట్రిపుల్ ఐటీ, వెలిగొండ సాధనకై సిపిఎం పాదయాత్రలు జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పప్పు వేకోబ్ రావు మీటింగ్ హాల్లో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీని దోబగుంట్ల వద్ద నిర్మించాలన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్‌కు నాలుగు వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర డిసెంబర్ ఒకటో తేదీన ఉదయం 9 గంటలకు పామూరు లో ప్రారంభమై కొత్తపల్లి, కాటంవారిపల్లి, పడమట దూబగంట్ల, వెలుగొండ కాలువను సందర్శించి, అనుమకొండ పాదయాత్ర ముగుస్తుందన్నారు. ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఇళ్ల స్థలాలు, కాలనీలు సాగు భూములు, భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జరిగే పాదయాత్రలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.మాల్యాద్రి, మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, కమిటీ సభ్యులు శంకర్, గౌస్ బాషా, బి.నాగేశ్వరరావు, వై వి నారాయణ, పి.రామయ్య, ప్రసాదు, దేవరాజు, షేక్ అల్లాబక్ష, సిహెచ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


పాదయాత్ర కరపత్రం ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

వెంకటరామరాజుకు నివాళి

ప్రజాశక్తి-మద్దిపాడు

వెల్లంపల్లికి చెందిన ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గాభవాని తండ్రి వెంకట రామరాజు (77) అనారోగ్యంతో మృతి చెందగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు వెంకటరామరాజు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎంపీటీసీ దుర్గ భవానినీ ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో దేవభక్తుని ప్రసాద్, చుండూరి రఘురాం, మండవ గోపీచంద్, ముల్లూరి మురళి, రెబ్బవరపు ప్రభాకర్, వేల్పుల నాగరాజు, రావి నరసింహారావు ఉన్నారు.

కార్పొరేట్లకు దేశాన్ని తాకట్టు పెట్టేందుకే నల్లచట్టాలు



నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు దేశాన్ని తాకట్టు పెడుతూ మోడి తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా నవంబర్ 26న రాజ్యాంగ ఆమోదం దినోత్సవం సందర్భంగా కార్మిక, రైతు సంఘాల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రామారావుతో కలిసి గంగయ్య మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం సంపదను సృష్టించే కార్మిక వర్గం రైతాంగాన్ని మోసం చేస్తుందని అన్నారు. కార్పొరేట్లకు దేశాన్ని తాకట్టు పెడుతుందని విమర్శించారు. చారిత్రాత్మకంగా ఢిల్లీలో నిర్వహించిన రైతు సంఘాలు పోరాటం సందర్భంగా రైతులకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం భారతదేశ వ్యవసాయ రంగాన్ని అమెరికా ఆంక్షలకు లొంగిపోయిందని అన్నారు. దేశ పాడిపరిశ్రమ, సహకార సంఘాల్లో అమెరికా భాగస్వామ్యాన్ని కల్పించడం సిగ్గుచేటని అన్నారు. స్వాతంత్రం ముందు నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు మార్పులు చేసి కార్పొరేట్ పరిశ్రమ అధిపతులకు కార్మికవర్గాన్ని బానిసలుగా మారుస్తూ 4 లేబర్ కోడ్లు తీసుకొచ్చారని అన్నారు. రాజ్యాంగం ద్వారా స్వతంత్రంగా పనిచేయవలసిన ఎన్నికల్లో ఈసీని తమ ఆధీనంలో పెట్టుకుని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అధికారంలో ఉండి కార్మిక, కర్షక, రైతాంగ వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి భవిష్యత్తులో మరో చారిత్రాత్మక పోరాటం ద్వారా బుద్ధి చెబుతారని అన్నారు. ఎఐటియుసి నాయకులు కన్నెగంటి రమేష్ మాట్లాడుతూ దేశంలో రైతులు, కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, వ్యవసాయ కార్యదర్శి జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పోతురాజు, సిఐటియు నాయకులు కె శరత్, నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

అద్దంకి : కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలని కోరుతూ నిరన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో నిరసన ధర్నా చేశారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం సంపదను సృష్టించే కార్మికవర్గం, రైతు, వ్యవసాయ కార్మికులను మోసం చేస్తూ కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేలా చట్టాలు మార్చారని ఆరోపించారు.

రేపల్లె : కార్పొరేట్లకి మోడీ దేశాని తాకట్టు పెడుతూ తెచ్చినా 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి సీహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కన్నెగంటి రమేష్, రైతు సంఘాల నాయకులు వై కిషోర్, కె ఆశీర్వాదం, జె ధర్మరాజు, ఎం వెంకటేశ్వరరావు, ఎస్ శ్రీనివాసరావు, వై శివయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న సిహెచ్ మణిలాల్


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

రైతు పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి - చీరాల

రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం అండగా నిలుస్తుందని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని బుర్లవారిపాలెంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు బుర్ల రాంబాబు, ఎడిఎ టి రత్నకుమారి, ఏఓ నిర్మలా, ఎఎంసి చైర్మన్ కె జనార్ధనరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దోగుబర్తి సురేష్, మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, బొంతగొర్ల వెంకటేశ్వర్లు, బుర్ల వెంకటేశ్వర్లు, పిక్కి నారాయణ, నాదెళ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని అనంతవరం రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకులు సీమ మాట్లాడుతూ క్యాంపెయిన్ ఈ నెల 24 నుండి 29 వరకు జరుగుతుందని తెలిపారు. రైతులకు కర పత్రాలు వివరించారు. కార్యక్రమంలో రైతులు బొప్పూడి వెంకటేశ్వర్లు, కొమ్మినేని సీతారామయ్య, అంబటి అది, గుత్తా వాసు పాల్గొన్నారు.



ప్రారంభ సన్నివేశానికి క్లాప్ కొడుతున్న అలపర్తి

'పెద్దరికం' సినిమా చిత్రీకరణ ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

భావ దేవా మూవీ మేకర్స్ బ్యానర్‌పై జయ భారతరెడ్డి దొంతిబోయిన నిర్మాతగా అక్కల సురేష్‌రెడ్డి దర్శకత్వంలో పెద్దరికం ఇది మన ఇంటి కథ ట్యాగ్ లైన్‌తో పట్టణంలోని భావనారాయణ స్వామి ఆలయంలో షఉటింగ్ ప్రారంభించారు. సాయి సిద్ధార్థ, యువశ్రీ నాయుడు హీరో హీరోయిన్లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి సన్నివేశానికి ఎఎంసి మాజీ చైర్మన్ డి సీతారామరెడ్డి దర్శకత్వం వహించారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి అలపర్తి శ్రీనివాసరావు క్లాప్ కొట్టారు. రిషి విఘ్నేష్‌రెడ్డి, కోకి రాఘవరెడ్డితో కలసి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. చిత్రం షఉటింగ్ ప్రారంభోత్సవానికి ధృతి సంస్థ అధ్యక్షులు కళ్ళం హరినాధరెడ్డి, కర్లపాలెం కిషోర్, కోక్కిలిగడ్డ చెంచయ్య, అలపర్తి నాగేశ్వరరావు, సహనిర్మాతలు ఎల్లావుల సురేష్ రాధవ్, తగర శ్రీనివాసరావు, విఆర్ మ్యూజికల్స్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన

ప్రజాశక్తి - బల్లికురవ


మంత్రి రవికుమార్

మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలో గురువారం పర్యటించనున్నారు. మండలంలోని చెన్నుపల్లిలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన కార్యాలయ వర్గాలు తెలిపారు. కొత్తపాలెం, అంబడిపూడి, కొత్త మల్లాయపాలెం, కొప్పెరపాలెం గ్రామాల్లో పాల్గొంటారని తెలిపారు.

రెండు కొత్త సబ్‌స్టేషన్ల మంజూరు

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలో రెండు కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయి. నూతన సబ్ స్టేషన్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్టూరు, ఇంకొల్లు పరిధిలో కొలలపూడి, బొల్లాపల్లి మధ్య, ఇంకొల్లు మండలం కొణికిలో విద్యుత్ లో వోల్టేజ్ పరిష్కరించేందుకు నూతన సబ్‌స్టేషన్లు నిర్మించనున్నారు.

తోకలవానిపాలెం సమస్యలపై వినతి

ప్రజాశక్తి - కొల్లూరు


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న టి కృష్ణమోహన్

మండలంలోని తోకలవానిపాలెం పంచాయతీలో సమస్యలపై కలెక్టర్ వినోద్ కుమార్‌కు సర్పంచ్ టి కృష్ణమోహన్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ పంచాయతీలో వర్షాకాలం వస్తే మురుగు నీరు రోడ్లపై ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న మ్యాజిక్ మురుగు కాలువలను తమ గ్రామంలో నిర్మించాలని కోరారు. శిధిలావస్థలో ఉన్న పంచాయతీ భవన నిర్మాణానికి రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులు మంజూరైనప్పటికీ భవన నిర్మాణానికి చాలవని కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలిపారు. అదనంగా మరో రూ.10 లక్షలు కేటాయించాలని భవనం నిర్మించాలని కోరారు. 30ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ ప్రస్తుతం గ్రామ ప్రజల అవసరాలు తీర్చలేకపోతున్నందున కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో స్మశాన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని, స్మశాన స్థలం కొనుగోలుకు సహకరించాలని కోరారు.

రైతుకు నష్టం చేసే చట్టాలు రద్దు చేయాలి


బైక్ ర్యాలి నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాల వల్ల వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతుల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం ఏర్పడిందని, నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులు దెబ్బతీస్తున్నాయని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి తహశిల్దారు కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం తహశిల్దారు ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, పేర్ని నాగేశ్వరరావు, ఎనికపాటి రాంబాబు, బోడెంపూడి సూరిబాబు, నాగబోయిన సాంబశివరావు, మోహనరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కిసాన్ మోర్చా మండల కన్వీనర్ నాగండ్ల వెంకట్రావు మాట్లాడారు. రైతాంగం, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రాంకోటేశ్వరావు మాట్లాడుతూ ఢిల్లీలో రైతు ఉద్యమం నేటికి ఐదేళ్లు పూర్తయిన పరిష్కారం కాలేదని అన్నారు. నల్లబర్లి పొగాకు రైతులకు డబ్బులు వెంటనే ఇస్తామని చెప్పి నాలుగు నెలలైన ఇవ్వలేదని అన్నారు రైతు సంఘం కార్యదర్శి తన్నీరు గోవిందరాజులు, బాచిన కోటేశ్వరరావు, కొల్లూరి హనుమంతరావు, ఎర్రం గోవిందరెడ్డి, బొగ్గవరపు శంకర్, అన్నం ఆదియ, మాదాల అంజయ్య పాల్గొన్నారు.


ఇంకొల్లులో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు నాయకులు

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - నిజాంపట్నం


శ్రీనివాసరావు,


గణేష్‌రావు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య అన్నారు. యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొలసాని శివశంకర్, సిహెచ్ బాపయ్య వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులు సిహెచ్ రాజభూషణం, అధ్యక్షులు వై శ్రీనివాసరావు, సహాధ్యక్షులు ఓ నాగరాజు, రబీనా సుల్తానా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్‌రావు, కోశాధికారి కోటి నాగరాజు, మహిళా కార్యదర్శి సిహెచ్ సురేఖదేవి, కార్యదర్శులు జి సాయి కుమార్, కె మార్క్, పి సత్యనారాయణ, ఎస్ నాగబాబు, మోపిదేవి లక్ష్మణరావు, పి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు ఎస్ ఎస్తేరురాణి, కె బాలకృష్ణ, జిల్లా కౌన్సిలర్లుగా పి ఏడుకొండలరావ్, ఎం సత్యనారాయణ, పివి శ్రీనివాస్, కె రాజేష్, ఆతిన శ్రీవెంకటేశ్వరరావు, ఎండి హుస్సేన్, డి హరిబాబు, ఎన్ పాప, సమాచార అధికార ప్రతినిధి మరక ఆంజనేయులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం రవి, కో కన్వీనర్ కె వెంకటేశ్వరరావు, సిపిఎస్ కమిటీ కన్వీనర్ బివి రమణ, కో కన్వీనర్ యు కుమార్, మహిళా కమిటీ కన్వీనర్ ఎస్‌కె ఆరిపున్నిసా, కో కన్వీనర్ టి లక్ష్మీశిరీష, గౌరవ సలహాదారులు కె శివశంకర్, ఓ మహేశ్వరరావు, పి సుబ్బారావు, జివి సుబ్బారావు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు డి హరిబాబు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అడుసుమల్లి రవికుమార్ పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒగా 'పల్నాటి'

ప్రజాశక్తి - బాపట్ల


పల్నాటి శ్రీరాములు

మండలంలోని తూర్పు బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతి పొందారు. డెప్యుటేషన్‌పై మండల గ్రామ, వార్డు సచివాలయం శాఖ అధికారిగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు.

ప్రజాశక్తి 5
గురువారం 27 నవంబర్ 2025

రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవాలి: వైసిపి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాజ్యాంగం అందించిన హక్కులు ప్రజాస్వామ్య బలానికి ఆధారం అని, వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పలువురు నేతలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ అమలు దినోత్సవం సందర్భంగా బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నేతలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి చుండూరి రవిబాబు, నగర అధ్యక్షులు కటారి శంకర్, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, బొట్ల రామారావు, వై. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కషి చేయాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అందులో పోలీస్ శాఖ కీలక పాత్ర గురించి పోలీస్ సిబ్బందికి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలో శాంతి–భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణతో పాటు పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుత సేవలు అందించాల్సిన గొప్ప బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏఓ వి. శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఏ.రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్. అహ్మద్ జానీ పాల్గొన్నారు.


కేంద్ర మంత్రిని సత్కరిస్తున్న ఎంపీ మాగుంట

కేంద్ర మంత్రిని కలిసిన మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖా మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీ లోని ఆయన నివాసంలో కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి మాగుంట ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరు ఇరువులురు పలు విషయాలు చర్చించుకున్నారు.

సుబ్బరామరెడ్డి వర్థంతి కార్యక్రమంలో పాల్గొనండి

కలెక్టర్‌ను ఆహ్వానించిన సురేష్ రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి వర్థంతి కార్యక్రమం డిసెంబర్ 1న జరుగుతుందని, ఆ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ పి.రాజాబాబును బెజవాడ సురేష్‌రెడ్డి కోరారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం కలెక్టర్‌ను బెజవాడ సురేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. డిసెంబర్ 1న మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి 30వ వర్థంతి కార్యక్రమానికి కలెక్టర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

సుబ్బరావమ్మ, లక్ష్మయ్య మాతృమూర్తి..

'రామనాథం' కన్నుమూత

- సంతాపం తెలిపిన సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు
- నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు


రామనాథం (ఫైల్)


రామనాథం నివాసానికి వచ్చిన సిపిఎం, ప్రజాసంఘాల నేతలు

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ, ప్రజాశక్తి బుక్‌హౌస్ మేనేజర్ కొమ్మాలపాటి లక్ష్మయ్యకు మాతృవియోగం కలిగింది. నాగులుప్పలపాడు మండలంలోని ఒమ్మెవరం గ్రామానికి చెందిన వారి తల్లి కొమ్మాలపాటి రామనాథం (85) వయస్సురీత్యా అనారోగ్యంతో గత మూడు రోజుల నుండి కోమాలో ఉన్నారు. పరిస్థితి విషమించడంతో బుధవారం మృతిచెందారు. ఆమె గతంలో కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆమె స్పూర్తితో ఆమె కుమారుడు లక్ష్మయ్య, కుమార్తె సుబ్బరావమ్మ సిపిఎం పూర్తికాలం ఉద్యమాల్లోకి వచ్చారు. ఆమె అల్లుడు కారుసాల శ్రీనివాసరావు కూడా సిపిఎంలో పూర్తికాలం పనిచేస్తున్నారు. ఆమె కోడలు అంజన ప్రజాశక్తి ఎడిటోరియల్ బోర్డు సభ్యునిగా పనిచేస్తున్నారు. రామనాథం కోమాలో ఉన్నప్పుడు ఒమ్మెవరం గ్రామంలో పలువురు నాయకులు.. పరామర్శించి.. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. వారిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, అధ్యక్షులు ఏవి.నాగేశ్వరరావు, కోశాధికారి కెఆర్ఆర్ మూర్తి, సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య, పూనాటి ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, అంగన్‌వాఢీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి బేబి, ఉపాధ్యక్షులు చంద్రావతి, కె.బేబిరాణి, జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ తదితరులు ఉన్నారు. రామనాథం బుధవారం మృతి చెందినట్లు సమాచారం తెలియడంతో మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు సంతాపం తెలిపారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం నాయకులు పలువురు రామనాథం మృతదేహాన్ని సందర్శించి.. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. వారిలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, సిపిఎం నాయకులు గంగయ్య, కొండారెడ్డి, కల్పన తదితరులు ఉన్నారు. రామనాథం అంత్యక్రియలు గురువారం ఉదయం 8 గంటలకు ఒమ్మెవరంలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

మానసిక ఒత్తిడిని జయిస్తేనే మంచి సేవలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


సదస్సులో పాల్గొన్న మానసిక వైద్యనిపుణులు

మానసిక ఒత్తిడిని జయించినప్పుడు మాత్రమే మంచి వైద్యులుగా రాణించి సమాజంలో మంచి సేవలు అందించగలుతారని, ఈ మేరకు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాలపై శ్రద్ధ పెడతారని ప్రాజెక్ట్ మేనేజర్ అండ్ ట్రైనర్, క్లినికల్ సైకాలజిస్ట్, డాక్టర్ యూ.సీ.తేజావతి తెలిపారు. ఒంగోలు మెడికల్ కళాశాల విద్యార్థులలో వత్తి నైపుణ్యం పెంపు, మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి.? అన్న అంశంపై డిపార్ట్మెంట్ అఫ్ సైకియాట్రీ ఆధ్వర్యంలో బుధవారం నాడు సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ట్రైనర్లు పలు అంశాల వారీగా శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా పియర్ మెంటర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణలో ముఖ్యంగా ప్రస్తుత కాలంలో వైద్య విద్యార్థులపై పెరుగుతున్న విద్యా ఒత్తిడి, అలాగే ఆత్మహత్యా ధోరణుల పెరుగుదల దష్ట్యా, మానసిక ఆరోగ్య జ్ఞానం ఎంతో కీలకమని వివరించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్‌ఒడి డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సాగర్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కె. శ్రీవిద్య తదితరులు సమన్వయం చేశారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు

సంయుక్త కార్యాచరణ: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

సంయుక్త కార్యచరణ వలన రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించగలిగితే ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా కాపాడుగలుగుతామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని నామ్, జాతీయ రహదారులు 16, 216, 167 ప్రతినిధులు, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్ అండ్ బి అధికారులు, చీరాల, బాపట్ల, రేపల్లె డీఎస్పీలు, సంబంధిత హైవేల పరిధిలో ఉన్న పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గత మూడు సంవత్సరాల్లో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన నివేదికను, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న బ్లాక్ స్పాట్స్‌ను పీపీటీ ద్వారా తెరపై ప్రదర్శిస్తూ రాబోయే రోజులలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఆ ప్రదేశాల్లో తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కే.పరంధామ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ డి.ప్రసాద్ రావు, రేపల్లె, బాపట్ల, చీరాల, సీసీఎస్ డీఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, జి.రామాంజనేయులు, ఎం.డి.మోయిన్, పి. జగదీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నీలం నాగేంద్రరావు

రాజ్యాంగ వ్యతిరేకి ఆర్ఎస్ఎస్

దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని దళిత బహుజనులు పరిరక్షించుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించడం ఆర్ఎస్ఎస్ రహస్య అజెండా ఏమీ కాదని, వాటి భావజాలం, రాజ్యాంగ వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగమని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మనువాద ఆర్ఎస్ఎస్ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తోందన్నారు. సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, పత్రా బంగారం పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నమూనా అసెంబ్లీలో పాల్గొని నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను కలెక్టర్ పి.రాజాబాబు అభినందించారు. విజయవాడ తాడేపల్లిలో బుధవారం జరిగిన మాక్ అసెంబ్లీలో జిల్లా నుంచి పలువురు పాల్గొని ప్రతిభ చూపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ పి.రాజాబాబు అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, ఒంగోలు ఎంఈఓ కిషోర్ కుమార్, విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.

సంతాన సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు అందించేందుకే శిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులకు ఖచ్చితమైన నిర్ధారణ, సరైన చికిత్స అత్యంత కీలకమని జాయ్ ఫెర్టిలిటీ, ఆండ్రాలజి సంతాన సాఫల్య హాస్పిటల్ వైద్యులు తెలిపారు. ఈ లక్ష్యంతోనే నవంబర్ 28వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆస్పత్రి ప్రాంగణంలో ఉచిత సంతాన సాఫల్య క్యాంప్ నిర్వహిస్తున్నట్లు యూరో–ఆండ్రాలజిస్ట్ డా. నోయల్ జాన్, ఫెర్టిలిటి స్పెషలిస్ట్ డా. జిన్సి మాథ్యూ పేర్కొన్నారు. ఉచిత కన్సల్టేషన్‌తో పాటు శాస్త్రీయ పరీక్షల సదుపాయం కల్పిస్తున్నామని, అవసరమైన వారికి చికిత్స మార్గాలను సూచిస్తామని వైద్యులు చెప్పారు. అపాయింట్మెంట్ కోసం 90006 12330, 93903 13574 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

హక్కులు రక్షించేది రాజ్యాంగమే..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దళిత–బహుజన హక్కులను రక్షించేది రాజ్యాంగమేనని ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం అన్నారు. బుధవారం 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్, పూలే,, గౌతమ బుద్ధ విగ్రహాలకు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎల్పీ జిల్లా అధ్యక్షుడు కట్ట వరప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కటికల కార్తీక్, ఐఎల్పీ జిల్లా కార్యదర్శి దాసరి సంగీతరావు, నత్తల ఎలమంద,సుబ్బారావు, అంబేద్కర్, బాబు బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు

ముగిసిన శిక్షణ

ప్రకాశం-ఒంగోలు సిటీ

మహిళా ఎంటర్ ప్రేన్యూర్స్ స్వావలంబన దిశగా ముందుకు సాగేందుకు చిరుధాన్యాల ఆధారిత వ్యాపారాలు గొప్ప అవకాశాలను సష్టిస్తాయని డిఆర్డిఏ–వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి నారాయణ అన్నారు. టీటీడీసీలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శిక్షణ పూర్తిచేసిన మహిళలకు ధవపత్రాలు ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిపోలు

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. మండలంలోని జంపని రైతు సేవ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సహాయకులు గ్రామానికి సంబంధించి, వరి ప్రొక్యుమెంట్, షెడ్యూలింగ్ ఎంత మందికి ఇచ్చారనే వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. రైతులకు ఎంత క్వాంటిటీ ప్రొక్యూర్మెంట్ జరిగినదనే విషయాల గురించి ఆరాతీశారు. జంపని గ్రామానికి సంబంధించి 205 మంది రైతులకు షెడ్యూల్ చేయడం జరిగిందని అన్నారు. అలాగే 1160 మెట్రిక్ టన్నుల షెడ్యూలింగ్ అప్పగించారు. తేమశాతం 17శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని తమకు అందుబాటులో ఉన్నటువంటి రైతు సేవ కేంద్రాల ద్వారా పిపిసి సెంటర్ల ద్వారా త్వరితగతన అమ్ముకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు బి సుశీల,



పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

ఎంపిడిఒ రవికుమార్, రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి, ఎఒ జి ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు. మండలంలోని సూరేపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎఒ బి బ్రహ్మారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎ శాంత లక్ష్మి పాల్గొన్నారు.

నిజాంపట్నం : రైతన్న మీకోసం సర్వే 3వ రోజు కూచినపూడిలో ఎఒ చుక్కా విజయ రాజు పరిశీలించారు. పంటలకు మద్దతు ధర, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈనెల 29న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లు తెలిపారు. జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టార్పాలిన్ పట్టాలు ద్వారా పంట కాపాడుకోవాలని చూచించారు. కార్యక్రమంలో రేపల్లె ఇంచార్జి బివి శ్రీనివాసరావు, ఎన్ఎఫ్ఎ, ఎఫ్ఎంటి శివ కుమారి, సంధ్య రాణి, పద్మజ, తెలుగుదేశం నాయకులు నల్లపాటి ఎల్లయ్య, కేసన, ఎల్లారే పాల్గొన్నారు.

కొల్లూరు : ప్రభుత్వం నిర్ణయించిన విధంగా జిల్లాలో 167 ధాన్యం కొనుగోలు సేకరణ కేంద్రాలు ప్రారంభించినట్లు కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో వర్షాలు ఉన్నాయని భయాందోళనతో రైతులు హడావుడిగా ధాన్యం అమ్ముకుంటున్నారని తెలిపారు. ఎలాంటి ఆందోళనలు వద్దని అన్నారు.



సంతకాలు సేకరిస్తున్న వైసిపి కార్యకర్తలు

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - పర్చూరు

మాజీ సిఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మాచవరపు రవికుమార్ ఆధ్వర్యంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా కోటి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిపూడి వంశీ రామశర్మ, చల్ల శివారెడ్డి, అయ్యప్పరెడ్డి, షేక్ బాషా పాల్గొన్నారు.

మహిళలకు అండగా శక్తి యాప్

ప్రజాశక్తి - చీరాల

ఆపద సమయంలో మహిళలకు శక్తి యాప్ అండగా ఉందని, ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని శక్తి టీం ఎస్ఐ హరిబాబు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అవగాహన కల్పించారు. వన్‌టౌన్ సీఐ సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజ్యలక్ష్మి, హెచ్‌సీ రామారావు, పిసి సుబ్బారావు, కె సుబ్బారావు, సునీత, ధనలక్ష్మి, స్కూల్ హెడ్‌మాస్టర్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ దుర్గసురేంద్ర పేర్కొన్నారు. డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎపి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమీకృత వ్యూహం దిశా పిడి బివి సాగర్ ఆధ్వర్యంలో పోస్టాఫీసు సెంటర్లో ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అద్దంకి హెల్ప్ ఔట్రిచ్ వర్కర్స్ టి దుర్గాభవాని, హరిత, ఆర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో సవరణలు

ప్రజాశక్తి - పర్చూరు

ఓటర్ల జాబితాలో సవరణలు చేసుకోవచ్చని ఆర్ఒ ఎస్ లవన్న తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. బిఎల్ఎలు 14 రోజుల్లోపు జాబితా సవరణలు, తొలగింపులు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు ఆరు, ఏడు, 8 సమర్పించాలని తెలిపారు.

ఫిట్స్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చీరాల

వేటపాలెం కూరగాయల మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న గాత్రం శ్రీను (55) చీరాల ఎంజీసీ మార్కెట్లోని రవి టెక్స్‌టైల్స్ షాసేలో పని చేస్తున్నాడు. రాత్రి వేళ షాపు మూసే సమయంలో షట్టర్ వేసి మార్కెట్ వద్ద తినుబండారాలు తింటూ అరుగుపై కూర్చున్నారు. ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో నోటి వెంట నురుగు వచ్చి కిందపడి మృతి చెందాడు. పలువురు 108కు సమాచారం ఇవ్వగా సిబ్బంది వైద్య పరీక్షలు చేసి శ్రీను మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్పటివరకు తమతో ఉన్న శ్రీను కళ్ళ ముందు మృతి చెందటంతో తోటి దుకాణదారులు దిగ్భ్రాంతి చెందారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడు అయ్యప్ప మాల ధరించి ఉన్నాడు.

శింగరకొండలో 'పనబాక' పూజలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయం స్వామి దేవస్థానాన్ని కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చండూరు మురళి సుధాకరరావు, సభ్యులు నూతి ప్రసాదు, పద్మజ, వెంకటరత్నం, నాగమ్మ స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మధ్యప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు శరద్‌అహర్ అన్నారు. కాంగ్రెస్ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు గంటా అంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మత తత్వ పార్టీని తరిమికొట్టేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని కోరారు. పిఎం మోడీ విధానాలతో ప్రజల విసుకు చెందుతున్నారని అన్నారు. పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తోనే దేశానికి రక్ష అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను బలపరిచేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. పార్లమెంటరీ నాయకులు గంట అంజి బాబు మాట్లాడుతూ రానున్న



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అన్ని విభాగాల్లో పోటీ చేస్తుందని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ గణేష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు, సుబ్బారావు, వేమూరు ఇన్‌ఛార్జి పి సుధాకర్, సంతనూతలపాడు శివజ్యోతి, పర్చూరు నాగబాబు, రేపల్లె దోనేపూడి దేవరాజ్, బాపట్ల పట్టణ అధ్యక్షులు శంకరరెడ్డి, సంపత్ కుమార్, శీలం సాగర్, చింతా బాబురావు, తుమ్మల సుబ్బారావు, బడే శ్రీనివాసరెడ్డి, దండు రేణుక పాల్గొన్నారు.

బ్రిడ్జిపై నుండి పడి యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - చీరాల

నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి బ్రిడ్జిపై ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు బైకుతో సహా కిందపడి దుర్మరణం చెందాడు. ఈ ఘటన వాడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారిలోని ఈపురుపాలెం కాలువ వంతెన వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్ఓబి బ్రిడ్జి వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగింది. బాపట్ల మండలం దానవాయపేటకు చెందిన మత్స్యకారుడు రాసిపల్లి కోదండ కుమారుడు రాసిపల్లి మోషే (25) చేపల వేట చేస్తూ తన కుటుంబానికి ఆధరవుగా ఉన్నాడు. అతను అప్పటి వరకు దానయపేటలో ఉన్నప్పటికీ పల్సర్ ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారిపై ఏపీ మోడల్ స్కూల్ వైపుగా ప్రయాణిస్తూ నిర్మాణం పూర్తి కానీ ఆర్ఓబిపైకి దుసుకెళ్లాడు. ఆ సమయంలో అక్కడ ప్రమాద హెచ్చరికలు బోర్డులు, విద్యుత్ లైట్లు వంటివేమి లేకపోవటంతో ప్రమాదవశాత్తు బ్రిడ్జిపై నుండి ద్విచక్ర వాహనంతో సహా ఒక్కసారిగా కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం గమనించిన స్థానికులు వెంటనే రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న 2వ పట్టణ సీఐ నాగభూషణం ఘటనా స్థలాన్ని, మృతదేహాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు గుర్తించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. జరిగిన ఘటనపై దర్యాప్తు చేపట్టారు. జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నప్పుడు సరైన హెచ్చరిక బోర్డులు, సూచనలు లేకపోవడంతో బైక్ అదుపుతప్పి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి అంచును ఢీకొని పక్కనున్న లోతైన ప్రాంతంలోకి పడిపోయి తీవ్రగాయాల కారణంగా అక్కడికక్కడే మరణించాడని, దీనికి తమ కుమారుడు మృతి చెందాడని, హైవే అధికారులు పూర్తి బాధ్యత వహించాలని మృతుని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. హైవే అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు.

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రతిఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం విశిష్టత, రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, బాల, బాలికలకు ప్రసాదించిన విద్యాహక్కు గురించి వివరించారు. కార్యక్రమంలో న్యాయ సహాయకులు టి మార్త శ్రీను, షేక్ మహమ్మద్ రఫీ, ఎం ప్రకాష్, హెచ్ఎం కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్చూరు : విద్యార్థినిలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బార్ అధ్యక్షుడు జాన్ బాబు తెలిపారు. స్థానిక బాలిక ఉన్నత పాఠశాల్లో జాతీయ న్యాయ దినోత్సవం, వరకట్న నిరోధక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రవికుమార్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.



సూర్యలంక షాపుల సమస్య కలెక్టరుకు వివరిస్తున్న అన్నం

నిర్మాణం తర్వాతే తొలగించండి

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంక సముద్ర తీరం వద్ద శాశ్వత షాపులు నిర్మించిన తర్వాతే ప్రస్తుతం షాపులున్న వారికి కేటాయించిన తర్వాతే అభివృద్ధికి అడ్డంగా ఉన్న షాపులు తొలగించాలని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, కలెక్టర్ వినోద్ కుమార్ వినతి పత్రం ద్వారా కోరారు. సూర్యలంక వద్ద దుకాణాలు సందర్శించారు. అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి షాపుల నిర్వాహకుల తరుపున వినతి పత్రం అందజేశారు. అక్కడి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఆయన కలెక్టర్‌తో మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరం వద్ద షాపుల వారి సమస్యలు సానుకూలంగా పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న షాపులను తొలగించకుండా నూతనంగా నిర్మాణాలు చేపట్టి ప్రస్తుతం వ్యాపారాలు చేసుకునే వారికి నూతన షాపులు కేటాయించిన తర్వాతే ప్రస్తుతం ఉన్న షాపులు తొలగించుకోవాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కమిటీ వేసి పరిస్థితులు పూర్తిగా తెలుసుకొని వ్యాపారులకు నష్టం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు సతీష్ ప్రభాకర్ తెలిపారు.

ఎస్టీయు కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎస్‌టియు అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అన్నారు. ఎస్‌టియు మండల వార్షిక కౌన్సిల్ సమావేశం ఎంవి రాజుపాలెంలో వై గుడేరంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులు జి శ్రీనివాసరావు, ఎన్నికల అధికారిగా జి ఉదయ శంకర్ హాజరైయ్యారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సయ్యద్ జమీర్‌ను ఎంఇఒ టియు మనోరంజని, ఎన్ విజయశ్రీ సన్మానించారు. అధ్యక్షులు వై గుడారంకయ్య, ప్రధాన కార్యదర్శి ఓ శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి బి సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పి రామారావు, ఉపాధ్యక్షులు రహంతుల్లా, అరుణ్‌రావు, మహిళా కన్వీనర్ ఎన్ మాధవి, జిల్లా కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, ఎన్‌బి సుభాని, బి నాగరాజు, వై తిరుపతయ్య, గౌరవ సలహాదారుడు బత్తుల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పూనూరుకు చెందిన బత్తుల కోటిస్వామి జ్ఞాపకార్థం ఆయన తల్లి సరోజమ్మ భార్య కృష్ణవేణి, కుమారుడు, కోడలు శ్రీనాథ్, సంజన నాగులపాలెంలోని బృందావనం వృద్ధుల ఆశ్రమం, నూతలపాడులోని ఆశ్రయ వృద్ధాశ్రమంలోని పెద్దలకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



అంబేద్కర్ చిత్రపటానికి నరేంద్ర వర్మ నివాళి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చీరాల నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పూల మాల వేసి నివాళులర్పించారు. అంటరానితనం నిర్మూలన వ్యవస్థాపక అధ్యక్షులు జి చార్వాక, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ఆంధ్రియ, పల్లం సరోజినీ, నిజాం పాల్గొన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ చిన్నిపోతుల హరిబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి డిడిఒ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబురావు, డిప్యూటీ ఎంపిడిఒగా పదోన్నతి పొందిన పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి డిఎంహెచ్‌ఒ ఎస్ విజయమ్మ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

చీరాల : భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75ఏళ్ల పూర్తయిన సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్, రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు అర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగం జయరాజు, ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి యేసురత్నం, సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, కెవిపిఎస్ నాయకులు బొల్లెద్దు సుబ్బారావు, గోసాల సుధాకర్, గుంటగాని ఇమ్మానియెల్, పి అదిశంకర్, రత్నశేఖర్, మార్పు దీనరాజ్, రిఫామ్స్ పార్టీ నాయకులు తన్నీరు విజయ్, బిళ్ళా అబ్రహం పాల్గొన్నారు.

అద్దంకి : రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా ఎపి ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భవానీ కూడలిలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు చక్రవర్తి చందు ర్యాలీని ప్రారంభించారు. ఆర్టీసీ బస్టేషన్, పాత బస్ స్టాండ్ సెంటర్, పొట్టిశ్రీరాములు విగ్రహం, మున్సిపల్ కార్యాలయం, బంగళా రోడ్డు ద్వారా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో ర్యాలి నిర్వహించారు. రాజ్యాంగాన్ని రాయడానికి 2సంవత్సరాల 11నెలల 18రోజులు పట్టిందని వక్తలు అన్నారు. రాజ్యాంగం రచనా సంఘం అధ్యక్షులుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమించి రచించారని, 1949 నవంబర్ 26న భరత రాజ్యాంగ పరిషత్‌కు సమర్పించగా అమోదించినట్లు తెలిపారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు నిర్ణయం తీసుకోవడంపట్ల మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు బండారు చంటిబాబు, అంకం నాగరాజు, శాసన పరిశోధకులు జ్యోతి చంద్రమౌళి, విశ్రాంత ఆర్జెడి ఉబ్బ దేవపాలన, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ తాళ్లూరి బాబురావు, చీఫ్ మేనేజర్ కట్ట నాగేశ్వరరావు, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసన్నాంజనేయ పాల్గొన్నారు.

నిజాంపట్నం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఒ నర్ర నాగలక్ష్మి అధ్యక్షతన కూచనపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దండుప్రోలు వెంకటేశ్వరావు, టిడిపి నాయకులు కూచిపూడి మోహనరావు, అడవిదీవి మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నగరం : స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. సభకు ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. సభలో ఖాజీపాలెం కెవిఆర్ అండ్ ఎంకెఆర్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి వెన్న నారాయణరెడ్డి మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎంవి శివయ్య, ఎస్‌కె మస్తాన్ పాల్గొన్నారు.

మేదరమెట్ల : భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత దృఢమైన ప్రజాస్వామ్య రాజ్యాంగమని కొరిశపాడు తహశీల్దారు జివి సుబ్బారెడ్డి కొనియాడారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం స్థానిక అంబేద్కర్ నగర్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. జెడ్‌పిటిసి తుల్లూరి వెంకటరమణ, డాక్టర్ ఆర్ రాజశేఖరరెడ్డి, అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు డి ఆంజనేయులు, లేబర్ లైన్ ప్రతినిధి ఎ కిరణకుమార్, గుడిమెట్ల రత్నకుమార్ ప్రతిజ్ఞ చేశారు.

ఇంకొల్లు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రాజ్యాంగం ఆమోదించిన సందర్భంగా తహశీల్దారు ఎవిఎస్ శ్రీనివాస్ సమక్షంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిటి లక్ష్మి కుమారి, మండల సర్వేయర్ సాంబశివరావు పాల్గొన్నారు. అంగన్‌వాడి కేంద్రాలను కార్యకర్తలు, ఆయాలు సమర్ధవంతంగా నిర్వహించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి అన్నారు. సిడిపిఓ జి సులోచన రాణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి స్మరించుకున్నారు. రాజ్యాంగం పీటిక ఆవశ్యకత తెలిపారు. ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు, టిడిపి అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పిడి రాధా మాధవి, సూపర్వైజర్లు వాణిశ్రీ, లీల, హిమబిందు, సుమలత, సునీత, ఉష, వాణి పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ మహ్మద్ అఖీబ్ జావేద్, ఎపిఒ రేణుకా, జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది చిట్టీ బాబు, శుభాషిణి, బాబు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది వాసు, అంకమ్మ, అభి, యద్దనపూడి పంచాయతీ కార్యదర్శి కె శ్రీను పాల్గొన్నారు.

భట్టిపోలు : రాజ్యాంగ ఆమోద దినోత్సవాం సందర్భంగా స్థానిక వెలుగు ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అధ్యక్షతన స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ సాతులూరి వెంకటరమణ, డిప్యూటీ ఎంపిడిఒ విజయబాబు, ఎఓ జలజ, ఎపిఒ శివపార్వతి, హౌసింగ్ ఎఇ రావూరి సౌమ్య, సిసిలు హనోక్, రజనీకుమారి, నరేంద్ర, ఎంఎస్ఎ శిరీష, స్టేట్ సిఆర్‌పిలు అనురాధ, సరిత, విఒఎలు, ఎస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.

సంతమాగులూరు : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దారు కె రవిబాబు, డిప్యూటీ తహశీల్దారు రాఘవరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి ఏనుబర్ల ఎలమంద, విఆర్ఒల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు (వాసు) పాల్గొన్నారు.

చెరుకుపల్లి : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో తహశీల్దారు సిహెచ్ పద్మావతి, ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని, ఎంఈఓ నవీన్ కుమార్, ఎంఆర్‌కె మూర్తి, మల్లాది రామకృష్ణ పాల్గొన్నారు.

ముండ్లమూరు : రాజ్యాంగ దినోత్సవ ప్రత్యేకతను తహశీల్దారు ఎల్ లక్ష్మీనారాయణ వివరించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం కెజిబివిలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఐఎల్ఎల్ ప్రతినిధి ఎ కిరణ కుమార్, గుడిమెట్ల రత్నకుమార్ పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలోని బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో నిర్వహించారు. డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. హెచ్‌ఎం పూసల రఘురామయ్య, ఎంపిడిఒ కె స్వరూపరాణి, తహశీల్దారు పి సింగారావు, డిప్యూటీ ఎంపిడిఒ కె సుమంత్, కె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రేపల్లె : రాజ్యాంగం అత్యున్నతమైనదని డివిజనల్ అభివృద్ధి అధికారి పి పద్మ అన్నారు. మండలంలోని పేటేరు పంచాయతీ నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రవిబాబు, యుపిఆర్ డి ప్రసాద్, కనపర్తి రవికిరణ్ పాల్గొన్నారు.



భట్టిప్రోలులో రహదారి నిర్మిస్తున్న అధికారులు

తారురోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపం ముందు భట్టిప్రోలు, తెనాలి రహదారి మార్గంలో పడిన గుంతలపై ఇటీవల అధికారులు కంకరతో నింపారు. రహదారి కంటే అడుగు ఎత్తుపైగా వేసిన కంకరతో ప్రజల అవస్థలు అనే శీర్షికతో ఆదివారం 'ప్రజాశక్తి' లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. యుద్ధప్రాతిపదికన తారు రోడ్డు నిర్మించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - భట్టిపోలు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా జిఒ కాపీలు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక రథం సెంటర్లో బుధవారం తగలబెట్టారు. ఈ మేరకు కార్మిక, రైతు, కౌలు రైతు, ప్రజా సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పి మనోజ్ కుమార్ మాట్లాడారు. కార్మికుల మెడకు ఉరి తాళ్లుగా మారే లేబర్ కోడ్స్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల హక్కులు హరించ బడతాయని అన్నారు. పని గంటల పెంపు కార్మికుల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. పగలే మహిళలకు రక్షణ లేని పరిస్థితి ఉంటే రాత్రిపూట మహిళలతో పని చేయించాలని చట్టం చేయడం సరైనది కాదని అన్నారు. లేబర్ కోడ్స్ కేంద్ర



లేబర్ కోర్టు జిఒ కాఫీలు తగలబెడుతున్న దృశ్యం

ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అనంతరం జిఒ కాఫీలు తగలబెట్టారు. కార్యక్రమంలో కౌలు రైతు జిల్లా అధ్యక్షులు గోళ్ళ నాగరాజు, చేనేత కార్మిక జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

కరాటేలో గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని ఇసుక దర్శి గ్రామానికి చెందిన కర్పూరపు హితైష్ ఒంగోలులో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. కేంద్రీయ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న హితైష్‌కు కళాశాల ప్రిన్సిపల్ గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. రెండు సార్లు జాతీయ స్థాయి అవార్డు సాధించడం పట్ల హితైష్ తల్లి, దండ్రులు అనిల్ కుమార్, శివ పార్వతి ఆనందం వ్యక్తం చేశారు. తల్లి, దండ్రులు తమ చిన్నారులకు ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని మాస్టారు వెంకటేష్ తెలిపారు. హితైష్ కరాటే పోటీల్లో జాతీయ స్థాయి అవార్డు సాధించడం పట్ల ఇసుక దర్శి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్‌డిఒ కేంద్రం పట్ల హర్షం

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుండి ప్రకాశం జిల్లాలో విలీనం చేయుట, అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావాలన్న ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేలా సిఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి వర్గం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు టిడిపి, జనసేన నేతలు కృతజ్ఞతలు తెలుపుతూ పోతురాజు గండిలోని తెలుగుదేశం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. 1970 ఫిబ్రవరి 2న ఒంగోలు కేంద్రంగా ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారని అన్నారు. 1972లో ఈ జిల్లాకు మాజీ సిఎం ప్రకాశం పంతులు పేరుతో నామకరణం చేశారని అన్నారు.

దుక్కిలోనే భాస్వరం వేసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

భాస్వరం ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలని ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి అన్నారు. మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న, శనగ పంట సాగు చేసే ముందుగా భాస్వరం ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలని అన్నారు. 25 రోజుల తరువాత భాస్వరం ఎరువులు వాడకం వలన ఉపయోగం ఉండదని తెలిపారు. శనగ విత్తనాలు విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా కొబ్బరి సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎ చాందిని పాల్గొన్నారు.

ఏల్చూరులో విద్యార్థుల మాక్ అసెంబ్లీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు జడ్పీహెచ్ ఉన్నత పాఠశాల్లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో ఉపాధ్యాయులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన కల్పించేందుకే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాసనసభ సమావేశం అనుకరించేలా ఒక విద్యార్థి స్పీకర్ నేతృత్వంలోని అసెంబ్లీ నిర్వహించారు. కార్యక్రమాన్ని హెచ్‌ఎం కె మాధవి, పుష్ప, టి మూర్తయ్య, ముస్తఫా పర్యవేక్షించారు.

వైభవంగా స్వామి వారి కల్యాణం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం, ఉప్పుటూరు, పర్చూరు శివారులోని శ్రీవారి పుట్ట వద్ద వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సువత్సల సమేత ప్రసన్నాంజనేయ స్వామి కల్యాణోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, అర్చకులు కారంచేటి దక్షిణామూర్తి, స్వామివారి కల్యాణ వ్యాఖ్యాత బి వెంకట రమణాచార్యులు, టి సుబ్బారావు, అడ్డగడ సతీష్, మువ్వల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అమ్మనబ్రోలులో రొయ్యల చెరువులపై విచారణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు



రొయ్యల చెరువులపై విచారణ చేస్తున్న అధికారులు

మండలంలోని అమ్మనబ్రోలులో ఉలిచి చెక్‌డ్యాం సమీపంలో వీరగంధం వెంకట నాగేశ్వరరావుకు చెందిన రొయ్యల చెరువుల వల్ల సాగునీరు, తాగునీరు కలుషితం అవుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఫిషరీస్, రెవెన్యూ, పొల్యూషన్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ తదితర శాఖల అధికారులు విచారణ చేపట్టి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిషరీస్ జెడి, ఏడి సిహెచ్ శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చెరువుల నుండి వ్యర్థాలను పంపించేందుకు డ్రైనేజి ఏర్పాటు చేసుకోవాలని, వ్యవసాయ భూములకు వంద మీటర్ల దూరం ఉండాలని, కానీ పది మీటర్లు మించి లేదని తెలిపారు. వ్యర్థాలు మంచినీరు కాలువలోకి వెళుతున్నాయని గమనించామన్నారు. వ్యర్థాలు చెక్‌డ్యాంలోకి ప్రవేశిస్తున్నాయని గుర్తించామని తెలిపారు. దీనిపై నివేదికను ఆర్‌డిఒ ద్వారా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. తదుపరి కలెక్టర్ ఆదేశాల ప్రకారం లైసెన్స్ రద్దుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రొయ్యల చెరువుల వల్ల పది గ్రామాలకు సంబంధించి సాగునీరు కలుషితమై పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఐదు వేల ఎకరాలకు అందించే సాగునీరు కలుషితమై పంట భూములు దెబ్బతింటున్నాయని తెలిపారు. దీనిపై పలుమార్లు అధికారులకు విన్నవించామని చెప్పారు. కార్యక్రమంలో ఫిషరీస్ డెవలఫ్ మెంట్ అధికారులు ఆషా, భాషా, తహశీల్దార్ కె ప్రవీణ్ కుమార్, ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్, వ్యవసాయాధికారి పి వెంకట్రావు, ఫిషరీస్, పొల్యూషన్ ఇరిగేషన్ అధికారులు, కనపర్తి ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ఈదర వెంకటకష్ణారావు, టిడిపి మండల అద్యక్షులు మనోజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెప్మాలో అవినీతి విచారణకు

జేసీ అధ్యక్షతన విచారణ కమిటీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయ సిబ్బంది రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు బ్యాంకర్ల ప్రమేయంతో చట్టవిరుద్ధమైన మరియు అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని మరియు నకిలీ గ్రూపులను సష్టించడం ద్వారా కోట్లాది ప్రభుత్వ నిధులను దోచుకున్నారని వివిధ పత్రికల్లో ప్రచురించిన నేపధ్యంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా, డిఆర్డిఎ పిడి, జిల్లా పరిషత్ సిఈఓ సభ్యులుగా ఉంటారన్నారు. ఒంగోలులోని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై ఈ కమిటీ విచారణ జరిపి రెండు (2) వారాల్లోగా విచారణ నివేదికను సమర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ విచారణలో అవినీతి, నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



మాగుంట సుబ్బరామరెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

మాగుంట సుబ్బరామరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ ఎంపీ, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డికి మాగుంట అభిమానులు ఘన నివాళులర్పించారు. కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి 78వ జయంతి సందర్భంగా ఒంగోలు రాంనగర్ 2 వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో మాగుంట సుబ్బరామరెడ్డి చిత్రపటానికి ఆయన మనుమడు మాగుంట సుబ్బరామ్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కోసి పంపిణీ చేశారు. అనంతరం ఒంగోలు లోని నెల్లూరు బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు, అద్దంకి బస్టాండ్ సెంటర్లలోని విగ్రహాలకు మాగుంట సుబ్బరామ రెడ్డి మనుమడు సుబ్బరామ్ బాబు, బెజవాడ సురేష్ రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కె.సీతారామయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బెల్లం సత్యనారాయణ, టి.ప్రసాద్, ఆత్మకూరి బ్రహ్మయ్య, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండె శ్రీనివాసులు, ఆళ్ళ శ్రీనివాసులు, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నరాల కృష్ణ యాదవ్, కుడుముల అనిలా కుమారి, లక్ష్మి, రాయపాటి సీత, మాగుంట అభిమానులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



సుబ్బరామరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకుందాం..

- చర్చలు లేకుండా చట్టాలు చేసే పార్లమెంట్ అవసరమా.?
- 65 లక్షల ఓట్లు తొలగిస్తే ప్రశ్నించకూడదా?
- రాజ్యాంగ దినోత్సవ సభలో రాజకీయ, ఆర్థిక శాస్త్రవేత్త పరకాల ప్రభాకర్



మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గతంలో ప్రజలు ఓట్లు వేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం ద్వారా ప్రభుత్వం ఏర్పడితే నేడు ప్రభుత్వం ఏర్పడటానికి ఓటింగ్ ప్రక్రియ ఎలా ఉండాలో రూపొందించుకోవడం రాజ్యాంగ వ్యవస్థకు అత్యంత ప్రమాదం అని ప్రముఖ రాజకీయ, ఆర్థిక శాస్త్రవేత్త పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు నేతృత్వంలో బుధవారం నాడు ఒంగోలులోని ఆచార్య రంగ భవన్లో రాజ్యాంగ దినోత్సవం సభను నిర్వహించారు. సీనియర్ న్యాయవాది, ప్రగతిశీల మేధావుల వేదిక నాయకులు పంగులూరి గోవిందయ్య అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ పాలకవర్గ ఉన్మాద చర్యల నుంచి రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవాలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఓటర్లు ప్రజాప్రతినిధులను ఎన్నుకునేవారని, నేడు ప్రభుత్వాలే ఎవరు ఓటర్లుగా ఉండాలో, ఎవరు ఉండకూడదో నిర్ణయం చేసి ఓట్లు చేర్చే, తొలగించే ప్రభుత్వాల పాలనలో ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఆచార్య 150 సంవత్సరాల చరిత్ర మాది అంటూ, తాము స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నామంటూ ఇటీవల ఒక సంస్థ ప్రకటనలు చేస్తూ, చరిత్రను మార్చేందుకు చూస్తోందన్నారు. దేశం కోసం పోరాటాలు చేయని వారు ఎలా దేశభక్తులు అవుతారని ప్రశ్నించారు. 147 మంది ఎంపీలను పార్లమెంట్ భవనం నుండి బహిష్కరించి ఎటువంటి చర్చలు లేకుండా కీలకమైన చట్టాలను నియంతత్వ ధోరణిలో అమలు చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. కేంద్ర ఎన్నికల సంఘం ఏం చేసినా, ఎటువంటి తప్పులు చేసినా ఎవరు ప్రశ్నించకూడదని, ఎటువంటి కేసులు నమోదు చేయకూడదని, వారు పదవి విరమణ చేసిన తర్వాత కూడా జీవితకాలం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకూడదని కేంద్ర ఎన్నికల సంఘానికి రక్షణ కల్పించి, నేటి ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకుందన్నారు. కనీసం ఫిర్యాదు చేసినా రసీదు కూడా ఇవ్వని దుస్థితిలో నేటి ప్రజాస్వామ్యం ఉందన్నారు. రిటైర్డ్ జిల్లా జడ్జి వి నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీని చంపిన గాడ్సేను మహాత్మా అని పిలుచుకునే స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించిందన్నారు. చరిత్ర తెలియని వారు చరిత్రను వక్రమార్గం పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి నలదల బసవయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్,రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం గొప్పతనాన్ని

ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

- కలెక్టర్ పి.రాజాబాబు
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవటమే రాజ్యాంగ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు నగరంలోని హెచ్‌సిఎం సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు పట్టణాభివద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, ఎపి మాల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ కుమార్, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసుతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు తెలిపారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపిందని, దీంతో ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.

కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్ డిడి ఎం.లక్ష్మా నాయక్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే ఆదెన్న, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, వివిధ దళిత సంఘాల నాయకులు బిల్లా వసంతరావు, పెద్దిపోగు కోటేశ్వర రావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురామ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయాలి

జిల్లాలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇండస్ట్రీస్, ఎక్స్ పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు చేస్తున్న వ్యాపారాలు మరింత అభివృద్ధి అయ్యేందుకు ఆర్థిక సహాయం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వ్యవసాయ ఉద్యానవన, మత్స్య శాఖలకు సంబంధించి యువతకు శిక్షణఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. జిల్లాలో డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదువు కున్న విద్యార్థులకు పరిశ్రమలు స్థాపించ డానికి వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ బి. శ్రీనివాస రావు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, ఎపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఉప రవాణా కమిషనర్ సుశీల, లీడ్ బ్యాంకు మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యలు సరిచేయండి

సోలార్ విద్యుత్ వినియోగంతో కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం జిల్లాలో అమలవుతున్న తీరుపై బుధవారం ఆయన ప్రకాశం భవనంలోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఈ పథకం అమలవుతున్న తీరు, పురోగతిని ఏపిసిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు వివరించారు. నెలవారీ విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటున్న గృహాల యజమానులు సోలార్ విధానంలోకి మారేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ సిఈఓ బి.చిరంజీవి, డిఆర్‌డిఏ పీడీ టి. నారాయణ పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు

తాగునీరు కలుషితం కాకుండా సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. బుధవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లా వాటర్ శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బాల శంకరరావు మాట్లాడుతూ తాగునీరు కలుషితం కాకుండా చూడడంతో పాటు నీటి వనరులను సంరక్షించుకోవడం, భూగర్భ నీటిమట్టాన్ని కాపాడుకోవటము ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఈ సమగ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. సమావేశంలో జడ్పీ సిఈఓ బి.చిరంజీవి, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిఆర్‌డిఏ పీడీ టి.నారాయణ, డిపిఒ ఎం. వెంకటేశ్వరరావు, డిఎం,హెచ్ఒ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, అధికారులు పాల్గొన్నారు.